హైదరాబాద్ వార్త



# దసరాకు ఊరెళ్తున్నారా .. ఇళ్లు జాగ్రత్త ..!



## -నగర వాసులకు పోలీసుల హెచ్చరికలు
## -తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే వారికి నగరపోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.

**ముఖ్య సూచనలు..**

"దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకుంటే డయల్ 100కు ఫోన్ చేయాలి. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయడం మర్చిపోవద్దు. వీలైతే చక్రాలను ఇనుప గొలుసుతో లాక్ వేయడం మంచిది. నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, వార్తా పత్రికలు, పాలప్యాకెట్లు లేకుండా చూసుకోవాలి. ఎందుకంటే అవి ఉంటే మీరు ఇంట్లో లేరనే సమాచారం దొంగలకు తెలిసిపోతుంది. వాటినీ గమనించి దుండగులు దోపిడీకి పాల్పడుతుంటారు. మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేసినప్పటికీ అది కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలి. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసి ఉంటే మంచిది. అలా చేస్తే ఇంట్లో మనుషులు ఉన్నారనుకుని దొంగలు రాకుండా ఉంటారు. ఇంటి చుట్టుపక్కల నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని మీ ఇంటి గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. మీ ఇంటికి వచ్చే, వెళ్లేదారులు, ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలి. అల్మరా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియాలైన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉంచకుండా సీక్రెట్ ఏరియాలో దాయాలి. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు.

అలా చేస్తే ఇంట్లో లేరన్న విషయం తెలిసిపోయి దొంగలు పడే అవకాశం ఉంటుంది. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు నిర్వహించుకోవాలి. ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100 ఫోన్ చేయండి" అని పోలీసులు సూచించారు.

# ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ... ఏమేమి కాయొప్పునే..గౌరమ్మ



**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** భాగ్యనగరంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి.బతుకమ్మ వేడుకల్ని కన్నుల పండువగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలు అంతా ఒక్క చోట చేరి ఆడిపాడారు.ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే గునుగు, తంగేడి, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను అలంకరించుకొని పసుపుతో తయారు చేసిన గౌరమ్మకు బియ్యం పిండి, నువ్వులు, నూకలతో తయారు చేసిన ప్రసాదంగా నివేదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ వస్త్రాలు ధరించిన మహిళలు, యువతులు బతుకమ్మలను ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ ఆట పాటలతో సందడి చేశారు. కాలనీలు, కూడళ్లు, దేవాలయాల ఆవరణలో బతుకమ్మ పాట లు పాడుతూ ఆటాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకలు భారీ ఎత్తున జరిగాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్, మియా పూర్, గచ్చిబౌలి, అంబర్‌పేట, ముషీరాబాద్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు.

**ఆటపాటలతో ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకలు**



# గాంధీ జయంతి వేడుకల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## -అధికారులకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశం



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** అక్టోబరు2 గాంధీ జయంతి నేపథ్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈమేరకు మంగళవారం బాపు ఘాట్ లోని పలు ప్రాంతాలను పరిశీలించి మ్యూజియం హాల్లో ఏర్పాట్లపై చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ జి ముకుంద రెడ్డి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందించాలని అలాగే అధికారులందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. అంతకుముందు బాపు ఘాట్‌ను సందర్శించి పనుల ఏర్పాటు పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2న రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అలాగే వివిధ శాఖల ఉన్నతాధికారులు బాపు ఘాట్, మ్యూజియం సందర్శన ఉంటున్నందున ఏర్పాట్లల్లో ఎక్కడ కూడా ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలనిఆదేశించారు. అనంతరం విద్యుత్ శాఖ, విద్యా శాఖ, జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, సమాచార శాఖ, ఉద్యానవన శాఖ, ఫైర్, పోలీస్ అలాగే పర్యాటకశాఖ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారావు, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటి, డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ అహల్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి..**

జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. మంగళవారం స్నేహ సిల్వర్ జూబ్లి భవన్‌లోని రెండవ అంతస్తులోని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి, కదిరవన్ పలని తో కలిసి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బయోమెట్రిక్ హాజరును విదానాన్ని ప్రారంభించారు.ఈ బయోమెట్రిక్ హాజరు ద్వారా సిబ్బంది సమయ పాలన సాటించాలని, ఆలస్యం చేస్తే హాజరులో వ్యత్యాసాలు వస్తాయని, కావున సమయానికి కార్యాలయానికి హాజరు కావాలని, లేని యెడల బయోమెట్రిక్ మిషన్‌లో గైర్హాజరుగా నమోదు అవుతుందని అన్నారు.ఈ విధానాన్ని ఉన్నతాధికారుల ఎప్పటి కప్పుడు పరిశీలించాలని సూచించారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## - మంత్రులు పొన్నం, వివేక్ వెంకటస్వామి



హెచ్ఎఫ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి మైనారిటీ పథకం కింద కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** కోటి మంది మహిళలను కోటీస్వర్లుగా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని హైద్రాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వాములు అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహమత్‌నగర్ డివిజన్ హాబీబ్ ఫాతిమానగర్ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద ఇందిరమ్మ మహిళా శక్తి, మైనారిటీ పథకంలో మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పదేళ్ల పాలనలో కేసీఆర్ బాకీ కార్డులు పోస్టర్‌ను విడుల చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మొదటి దశలో మైనారిటీ మహిళా శక్తి పథకం కింద అర్హులైన మైనారిటీ లబ్దిదారులకు కార్పొరేషన్ 10490 కుట్టు యంత్రాలను పంపిణీ చేసిందని రెండవ దశలో రాష్ట్రవ్యాప్తంగా 33,750 కుట్టు యంత్రాల పంపిణీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. హైదరాబాద్ జిల్లాలోని మైనారిటీ మహిళా దరఖాస్తుదారులకు ఇందిరమ్మ మహిళాశక్తి పథకం కింద 3500 కుట్టు యంత్రాల పంపిణీకి ప్రభుత్వ ఆమోదం తెలిపిందన్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కుట్టు మిషన్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితం కాదని 119 నియోజకవర్గాలో మైనారిటీలకు శిక్షణ అందించి కుట్టుమిషన్లు అందివ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై నిర్లక్ష్యం వహించి అభివృద్ధిని పట్టించుకోవడం లేదని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ అభివృద్ధికి పట్టంకట్టి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే అధికార కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆశీర్వాదం అందించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రజా పాలన ప్రభుత్వంలో కొత్త రేషన్‌కార్డులతో పాటు, కొత్తగా పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సఫరా చేస్తున్నామని, రూ.500కే గ్యాస్, ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్క మహిళా సంఘంలో సభ్యురాలు కావాలని దాని ద్వారా సున్నా వడ్డీద్వారా రుణాలు పొందవచ్చు అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సోలార్ ప్లాంట్లు, బస్సులకు యజమానులు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా ఎన్నో పథకాలు అమలు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మీర్జా రహమద్ బేక్ ఖాద్రీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కోత్వాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, రోడ్స్ డెవలప్‌మెంట్ చైర్మన్ మాల్‌రెడ్డి రామిరెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఎండీ క్రాంతి వెస్లీ, రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్, నవీన్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కెటిఆర్ దంపతులు

## - దుర్గాదేవిగా పెద్దమ్మతల్లి



పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః** జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లిని మంగళవారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తన సతీమణి శైలిమతో కలిసి దర్శించుకొన్నారు. పెద్దమ్మతల్లి దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆలయ వ్యవస్థాపక సభ్యులు పి. విష్ణువర్ధన్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. పెద్దమ్మతల్లిని దర్శించుకొని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అలంకారంలో ఉన్న పెద్దమ్మతల్లి రూపాన్ని దర్శించుకొన్నారు. ఆలయంలో ఉన్న అద్దాల మేడను పరిశీలించారు. ఆలయం చుట్టూ తిరిగి భోజనశాలను ఇతర కార్యాలయాలను చూశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కేటీఆర్‌తో సెల్ఫీ దిగారు. ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి రూపంలో ఉన్న పెద్దమ్మతల్లిని దర్శించుకొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

# జిహెచ్ఎంసి ఉద్యోగుల సేవలు మరువలేనివి

## - కమిషనర్ ఆర్‌వి కర్ణన్

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పురోగతిలో పదవీవిరమణపొందిన ఉద్యోగుల సేవలు మరవలేనివని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం హెడ్ ఆఫీస్‌లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 19 మంది అధికారులు, ఉద్యోగులను శాలువా , పూల దండలతో సత్కరించి గిఫ్ట్‌లను బహుకరించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలన్నారు.జోనల్ కమిషనర్‌లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ ,పిఆర్ఓ మామిండ్ల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

# వెంట పడిన కుక్కను బెదిరించడంతో బాలుడుపై దాడి



గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాసరి సాయి

**హుడా కాంప్లెక్స్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కుక్క వెంబడి పడడంతో భయంధారణకు గురైన ఓ బాలుడు దానిని బెదిరించి నందుకు సదరు కుక్క యజమాని ఆ బాలుడు పై దాడి చేశాడు. ఈ దాడిలో బాలుడికి చేయి విరగడంతో పాటు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డిఅన్నారం డివిజన్ కోదండరాంనగర్ కాలనీకి చెందిన దాసరి సాయి పదవ తరగతి చదువుతున్నాడు ఆదివారం రాత్రి అతను స్నేహితుడితో కలిసి ఇంటి సమీపంలోని క్రికెట్ పాయింట్‌కి వెళ్తున్నాడు. అదే కాలనీలో ఉండే లంక లక్ష్మీ నారాయణకు చెందిన పెంపుడు కుక్క రోడ్డుపైకి వచ్చి సాయి అతని స్నేహితుడి వెంటపడింది దీంతో భయపడిన ఆ ఇద్దరు బాలురు రాయితో కుక్కను బెదిరించారు. దీంతో కుక్క యజమాని ఇంట్లోకి వెళ్లిపోయింది. దీనిని గమనించిన లక్ష్మీ నారాయణ అతని కుమారుడు లంకా శివనారాయణమూర్తి బయటకు వచ్చి క్రికెట్ పాయింట్ నుంచి తిరిగి ఇంటికి వస్తున్న దాసరి సాయిని అడ్డుకొని కర్రలతో కొట్టారు. ఈ దాడిలో వారికి తీవ్ర గాయాలు కావడంతో పాటు సాయి ఎడమ చేయి విరిగింది. తీవ్ర గాయాలతో ఉన్న బాలుడిని వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తన కుమారుడిపై దాడికి పాల్పడిన విషయాన్ని బాలుడు తల్లి పోలీస్‌స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# పోలీసుల మీదకు కుక్కను వదిలారు

## - మద్యం మత్తులో దాడి చేసిన పలువురిపై కేసు నమోదు

**బంజారాహిల్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః** తమకు అందిన ఫిర్యాదు నేపథ్యంలో వెళ్లిన పోలీసులపై కుక్కను వదలడమే కాకుండా మద్యం మత్తులో దాడికి పాల్పడిన ఒక ఛానెల్ రిపోర్టర్‌తోపాటు పలువురిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరోరా కాలనీలో గుంపుగా చేరిన దాదాపు 20 మందికిపైగా యువకులు మద్యం సేవించి సీసాలు విసరడం, గోల చేయడంతో స్థానికులు 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కానిస్టేబుల్ భరత్‌కుమార్, విధుల్లో ఉన్న ఎస్సై సంధ్యారాణి సంఘటనాస్థలానికి వెళ్లారు. పోలీసులు టెర్రస్‌కు చేరుకోగా అక్కడున్న యువకులు తమతో ఉన్న కుక్కను పోలీసుల పైకి వదిలారు. దీంతో ఎస్సైతోపాటు సిబ్బంది కిందకు పరుగు పెట్టి కుక్కను తప్పించుకున్నారు. అనంతరం అక్కడున్న యువకులు పోలీసుల మీదకు దూసుకురావడమే కాకుండా ఇక్కడికి ఎందుకు వచ్చారంటూ ఆగ్రహంతో దాడికి పాల్పడ్డారు. దీంతో భరత్‌కుమార్ చేతికి గాయలయ్యాయి. పోలీసులు మెట్లు దిగి వచ్చే సమయంలో మరోసారి 10-15 మంది వారిని చుట్టుముట్టి 'యూనిఫాం తీసేసి అవమానిస్తాం' అంటూ బెదిరించారు. ప్రైమ్ 9 న్యూస్ ఛానెల్ రిపోర్టర్‌గా చెప్పుకున్న కుమార్ అనే వ్యక్తి పోలీసులపై తీవ్రంగా దుర్భాషలాడాడు. అతనితోపాటు అజయ్, రవి, శివ తదితరులు కలిసి పోలీసులను దూషించారు. జరిగిన సంఘటనపై భరత్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు కుమార్ తదితరులపై విధులకు ఆటంకం కలిగించి, బెదిరించి దుర్భాషలాడినందుకు సెక్షన్ 121(1), 126(2), 291, 292, 352, 189(5)ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యంమత్తులో కత్తులతో పొడిచి స్నేహితుడి హత్య



యాదగిరి (పాతచిత్రం)

**నార్సింగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** మద్యం మత్తులో కత్తులతో స్నేహితుడిని హత్య చేసిన దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సుఖేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం కోకాపేట్ ప్రాంతానికి చెందిన యాదగిరి(24) స్థానికంగానే వెల్డింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి అఫ్రోజ్, నవాజ్ ఇద్దరు స్నేహితులున్నారు. సోమవారం రాత్రి ముగ్గురూ కలిసి మద్యం సేవించారు. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మద్యం మత్తులో ముగ్గురూ గొడవ పడ్డారు. దీంతో అఫ్రోజ్, నవాజ్‌లు కత్తులతో యాదగిరిపై విరుచుపడి విచక్షణారహితంగా పొడిచారు. యాదగిరి పెద్దగా కేకలు వేశాడు. స్థానికులు బయటకు వచ్చి హంతకులను పట్టుకొని, 100.కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. యాదగిరి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కానీ సరదాగా మద్యం సేవించేందుకు వచ్చే స్నేహితులు కత్తులతో రారని, ముందస్తుగా వేసుకున్న పతకం ప్రకారమే కత్తులు తెచ్చుకొని, అర్ధరాత్రి వేళ యాదగిరిపై దాడిచేసి హతమార్చి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

## సీతారామచంద్రస్వామి దేవాలయానికి 35 కిలోల వెండి బహుకరణ



ఎమ్మెల్యేకు వెండిని రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి ౖ దంపతులు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కూకట్‌పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయంలోని శ్రీ గోదా దేవి అమ్మవారి ఆలయము యొక్క ద్వారములకు వెండి తొడుగులు చేయించుటకు సుమారు 35 కిలోల వెండిని రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి దంపతులు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో దేవస్థానం కార్యనిర్వాణాధికారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ ఛైర్మన్ నాయినేని శ్రీనివాసరావు, (తులసి) గొట్టిముక్కుల పెద్ద భాస్కర రావు, నరహరిశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు మాత్రమే తొలగించడం దుర్మార్గం : సిందం శ్రీకాంత్



ఫ్లెక్సీలను తొలిగిస్తున్న దృశ్యం

**కెపిహెచ్బి కాలనీ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ, దసరా పండుగనీ పురస్కరించుకొని నిజాంపేట్ రోడ్, జెఎన్టియు వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం దుర్మార్గం అని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు పక్కనే ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించక పోవడం విడ్డూరమని అన్నారు. కొందరు స్వార్ధ కబ్జాకోర్ రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నట్టు వారి సూచనల మేరకు కేవలము బి.ఆర్.ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం అధికారులకు తగదని ఆయన సూచించారు. బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ మీద ఎన్నికై ప్రజలను మోసం చేసి భూ దందాలు చేసుకోవడానికి పార్టీ మారిన కొందరు కబ్జాకోర్ నాయకులు చేస్తున్న కుట్రలో భాగంగానే ఫ్లెక్సీలు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్టు బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి ఇప్పుడు ద్రోహుల వలె బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించడం అంటే వారి దిగజారుడుతనంకి నిదర్శనం అని సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు.

## బండ్లగూడలో వీధి వ్యాపారుల ఉపాధిని పరిశీలించిన ఢిల్లీ బృందం



బండ్లగూడ కార్పోరేషన్‌ను సందర్శించిన ఢిల్లీ బృందం తదితరుల దృశ్యం

**నార్సింగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో కొనసాగుతున్న వీధి వ్యాపారుల ఉపాధి మార్గాలను ఢిల్లీ బృందం మంగళవారం పరిశీలించింది. వీధి వ్యాపారులకు ప్రభుత్వం ఏ తీరుగా సహకారం అందిస్తుంది? వీధి వ్యాపారుల ఉపాధి మార్గాలు పెరిగాయా? వంటి విషయాలపై ఆరా తీశారు. పలువురు వీధి వ్యాపారులతో, అధికారులతో అడిగి సమాచారం సేకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నిష్ణాతురాలు ఈషాత్రివేది, జెడి ఫల్గుణ్ కుమార్‌లు మాట్లాడుతూ వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును వివరించారు. బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పించి వీధి వ్యాపారులను ప్రోత్సహిస్తున్నామని, వారి కుటుంబ పోషణను మెరుగు పర్చుకునేందుకు సహకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు శరత్ చంద్ర, కృష్ణమోహన్‌రెడ్డి,ఎఎండి మురళీమోహన్, ప్రత్యేక అధికారి శ్రీధర్,ఎస్ఎంసి చైతన్య,డిఎంసి ఇందిర,టిఎంసి శ్రీలత, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్‌లో అక్టోబర్ 2న రామున్ని పట్టాబిషేకం



ఎగ్జిబిషన్‌లో రావణ దహన్న స్థలాన్ని పరిశీలిస్తున్న నిర్వాహకులు,పోలీసులు

**బేగంబజార్,సెప్టెంబర్ 30ప్రభాతవార్త:** రాజస్థానీ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదిన ఎగ్జిబిషన్ మైదానంలో రావణ దహనం అనంతరం,శ్రీరామున్ని పట్టాబిషేకం కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ గోవింద్ నారాయణ రాఠి తెలిపారు.ఈమేరకుఎగ్జిబిషన్ మైదానంలోగ గోవింద్‌రాఠి,అబిడ్స్ ఎసిపి ప్రవీణ్ కుమార్,బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ పి.భరత్ కుమార్,కోశాధికారి గిర్దారి లాల్‌డాగా,నంద్‌గోపాల్‌భట్టర్,సుమిత్‌రాఠి,మనోజ్‌జైస్వాల్,ఎగ్జిబిషన్ కమిటిసభ్యులు శంకర్‌లాల్ బల్దేద్ పరిశీలించారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి



అమ్మవారికి పూజలు చేసిన భజరంగ్‌సేనా అధ్యక్షులు లక్ష్మన్‌రావుగుప్త

**అఫ్జల్‌గంజ్,సెప్టెంబర్ 30ప్రభాతవార్త:**
దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జాంబాగ్‌డివిజన్ పరిధిలోని పూసలబస్తీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో తెలంగాణ భజరంగ్‌సేనాఅధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి ఊరేగింపులో డిజెను నిషేదించాలన్నారు. అంతే కాకుండా అమ్మవారి ఊరేగింపులో భక్తిపాటలను ఆలపించాలన్నారు. హిందు ధర్మ పరిరక్షణ కోరకు ప్రతి హిందు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోహిత్‌రాజ్, సంతోష్‌యా దవ్,లడ్డు ,శ్రీకాంత్,సిద్ధు,వివేక్,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో తీరొక్క పూలతో..బతుకమ్మ వేడుకలు



అడ్డగుట్ట సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బండ కార్తీక రెడ్డి తదితరులు



ఈస్ట్ మారేడ్‌పల్లి బతుకమ్మ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు



కంటోన్మెంట్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డుమెంబర్ బానుక నర్మధ తదితరులు



బతుకమ్మ వేడుకల్లో పాలొన్న అశోకల మైసన్ మహిళలు



రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



బండ్లగూడ కార్పోరేషన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో జరిగిన బతుకమ్మ వేడకల్లో పాల్గొన్న మాజీ కార్పోరేటర్ చంద్రశేఖర్, కాలనీ అధ్యక్షులు నాగేష్ తదితరుల దృశ్యం



మణికొండలో దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లేష్, మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీరాములు, కుమార్ తదితరులు.



మహరాజ్ గంంజ్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

## అద్దె వాహనాల పాత బకాయిల చెల్లింపు విషయంపై ప్రభుత్వంతో చర్చిస్తా

-రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ అద్దె వాహనాల పాత బకాయిల చెల్లింపు విషయంపై ప్రభుత్వంతో చర్చించి సరైన నిర్ణయం తీసుకునే విధంగా తనవంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అద్దె వాహణాల అసోసియేషన్ ప్రతినిధులు ఆర్.కృష్ణయ్యను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. తమకు అద్దె వేతనము పెంపుతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు అధికారుల కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చాలా సంవత్సరాలుగా ఈ వాహనాలను నిర్వహిస్తున్నామని, కానీ గత 2 సంవత్సరాలుగా వాహనాల అద్దెలు చెల్లింపు సక్రమంగా జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా తమ కుటుంబ పోషణ ప్రశ్నార్థంగా మారిందని, తీవ్రమైన అప్పులు చేసి ఇప్పుడు మా కుటుంబాలను పోషించలేని స్థాయికి మా జీవితాలు దిగజారిపోయినాయన్నారు. తక్షణమే స్పందించి బాకియిల చెల్లింపు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని, చేయకపోతే ఇకపైన మాకు ఆత్మహత్యలే గతని వివరించారు. చాలా కాలంగా అద్దెల రేట్లు పెంచకపోవడంతో పెరిగిన అన్ని రేట్లతో ఖర్చులకు, వాహన అద్దెలు గిట్టుబాటు కావడం లేదని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వాహన అద్దెలను పెంచేలా చూడాలన్నారు. ప్రభుత్వం వద్ద ప్రస్తానని, ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని ఆర్. కృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.నర్సింగ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అయుబ్‌ఆలీ, అబ్దుల్ రెహ్మాన్, ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ అన్ని పాత బకాయిలను రాబోయే దసరా పండుగ లోపు చెల్లించని యెడల, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అద్దె వాహణాల అసోసియేషన్ సంపూర్ణ బందును పాటిస్తూ వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.

## సంస్కృతీసాంప్రదాయాలకు పండుగలు గుర్తింపుగా నిలుస్తాయి : వంశీ రామరాజు



చింతలపూడి త్రినాథరావును సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు పండుగలు ఎంతో గుర్తింపుగా నిలుస్తాయని వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి వంశీ రామరాజు అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికపై కళారవిందం సాంస్కృతిక వేదిక నిర్వహణలో ఆధ్యాత్మిక సంగీత గాన విభావరి శ్రోతలను,భక్తులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ గాయకుడు చింతలపూడి త్రినాథరావును ఘనంగా సత్కరించి అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరై వంశీ రామరాజు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు ప్రజల జీవితాల్లో, వారి గుండెల్లో ఆనందోత్సాహాలను నింపుతాయని అన్నారు. అమ్మవారిని మనసు నిండా ప్రార్ధించిన వారికి అమ్మ ఎప్పుడు తోడుగా ఉంటుందని, దైవచింతన మనసుకి స్వాంతన, ధైర్యం కలగచేస్తుందని అన్నారు.దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రముఖ సంస్కృతిక సంస్థ రామ్ కుమార్ వివిధ భక్తి పాటలతో పాటు, బతుకమ్మ ఆటపాటలను గాయని గాయకులు అద్భుతంగా ఆలపించారు. ప్రఖ్యాత గాయకులు, వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డుల గ్రహీత రామ్ కుమార్ గానం చేసిన శివ తాండవ స్తోత్రం మరికొన్ని గీతాలు భక్తులను పరవశింపచేశాయి. కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా విచ్చేసిన అణు శాస్త్రవేత్త, కళా వాచస్పతి శ్రీ మద్దిపట్ల విశ్వనాథ్, దసరా ప్రత్యేకత, బతుకమ్మ విశిష్టతను, వివరించారు. సంస్థ పక్షావ్యవస్థాపక అధ్యక్షులు రామ్ కుమార్ బతుకమ్మకు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ గాయనీమణులు రేణుక రమేష్, అనురాధ, శ్రీమణి, పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో మూడ్రోజులు సంగీత నృత్యోత్సవం



కూచిపూడి నవదుర్గ నృత్యనాటికలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ నిర్వహణలో మూడురోజులపాటు అకాడమీ ఛైర్‌పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల నేతృత్వంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సంగీత నృత్యోత్సవంలో రెండవరోజు సూరంపూడి శ్రీమణి బృందం జానపద భక్తిసంగీతం; కేరళకు చెందిన వెంపటి ప్రియాంక బృందం నవదుర్గ కూచిపూడి నృత్యనాటిక అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను ఎంతగానో అలరించాయి. ముఖ్యఅతిథి ఆచార్య అలేఖ్య పుంజాల కళావికాసానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కోరుతూ దుర్గామాత నృత్యరూపకంతో ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని కళాకారులను, గాయకులను అభినందించి ఘనంగా సత్కరించారు. 3వ చివరి రోజు బతుకమ్మ సంగీత నృత్యోత్సవాల్లో అక్టోబరు 1 బుధవారం రాత్రి శివశంకరరావు స్మారక సేవాసంస్థ కళాకారులచే భక్తిసంగీతం, హైదరాబాద్‌కు చెందిన నాట్యగురు ప్రొఫెసర్ అరుణాభిక్షు శిష్యబృందంచే దేవీదర్శనం కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శింపబడతాయని అలేఖ్య వివరించారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తిరిగి ఎండగట్టాలి



ఎర్రగడ్డలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక వైఫల్యాలను ఇంటింటికి తిరిగి ఎండగాట్టాలని ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ ఇంచార్జ్, ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం డివిజన్‌కు చెందిన ప్రధాన కార్యదర్శి షరీఫ్ కురేషి నివాసం వద్ద జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌ను గెలిపించే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. గత కేసీఆర్ పాలనలో ప్రజలు ఎలాంటి సంక్షేమం అభివృద్ధి చూశారని వాటన్నింటిని ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటికే ప్రజలు కేసీఆర్ పరిపాలన మళ్లీ వస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఉంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటింటికి తిరిగి ఎండగట్టాలని ఇందుకు సంబంధించి కార్పొరేటర్లుతో పాదయాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సలీమ్, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ పాల్గొన్నారు.

## దుర్గాదేవి సేవలో ఎమ్మెల్యే దానం నాగేందర్



**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్‌లోని గాయిత్రిహిల్స్‌లో దేవినరాత్రుల సందర్భంగా స్థానికులు ఏర్పాటుచేసిన దుర్గాదేవి మాతను ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ దర్శించుకొన్నారు. ఆయనతోపాటు ఫిల్మ్‌నగర్ 18 బస్తీ సంఘాల అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు, వెంకటేష్ యాదవ్ తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో దానం నాగేందర్ పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, బాబానాయక్, రాములు చౌహాన్.

## టూరిజం అవార్డు అందుకున్న 'సుప్రభాత్ హోటల్'



మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఉత్తమ హోటల్‌గా అవార్డు అందుకుంటున్న సుప్రభాత్ హోటల్ సంస్థ ఎండి ఎం.కృష్ణమూర్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**
హబ్సిగూడకు చెందిన సుప్రభాత్ హోటల్‌కు నగరంలో ఉత్తమ హోటల్‌గా అవార్డు లభించింది.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ అవార్డును హోటల్ ఎండి ఎం.కృష్ణమూర్తి స్వీకరించారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఈ అవార్డు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఫిలిం కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు, డిజిపి జితేందర్, సీనియర్ ఐఎఎస్ అధికారి జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న కృష్ణామూర్తి సంతోషం వ్యక్తం చేశారు.నగరంలో నాలుగు దశాబ్దాలుగా తాను హోటల్ రంగంలో అందిస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అన్నారు.కేవలం వ్యాపారవేత్తగా కాకుండా వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన శుభ్రమైన ఆహారం అందిస్తూ వినియోగదారుల ద్వారా మన్ననలు పొందుతున్నానని పేర్కొన్నారు. అధ్యాత్మికంగా, విద్యాపరంగా, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు.తన సేవలను గుర్తించి కర్నాటక ప్రభుత్వం అత్యున్నత పురస్కారంతో గౌరవించిందని గుర్తుచేశారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో జరిగిన యజ్ఞంలో పాల్గొన్న కమిటి ప్రతినిధులు

**చార్మినార్,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి.శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని అందంగా అలంకరించారు.జంట నగరాలతో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించి అమ్మ వారికి పూజలు, అభిషేకాలు జరుపుతున్నారు.మంగళవారం శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో యజ్ఞం జరిగింది.మందిరం ట్రస్టీ శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం వద్ద గట్టి పోలీస్ బందోబస్తునుఏర్పాటు చేశారు.

## నేత్రపర్వంగా శాంతి హోమం



శాంతి హోమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**
చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వీధిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం శాంతి హోమం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడు కందూరి కృష్ణ, చంద్రమోహన్‌గౌడ్, రాపర్తి రాజగోపాల్, తమ్మనకృష్ణమూర్తి, మోటె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు కళ్యాణ ఆనందపీఠాధ్యక్షుడు 'ఆత్మబంధు' ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ పర్యవేక్షణలో వారి శిష్యబృందం సభ్యులు నాగరాజు శర్మ, సాయినాధశర్మ సహకారంతో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పి.సాయిబాబా, కిరణ్‌కుమార్, నల్లెల కిషోన్ నాగనాథ్, ప్రకాశ్, చంద్రమోహన్‌గౌడ్, ఉదయ్‌కుమార్‌గుప్త, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. భక్తులు ఉత్సవాల్లో పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

### శ్రీకట్టమైసమ్మ ఆలయంలో శ్రీదుర్గాదేవి అలంకారంలో అమ్మ వారు

**బేగంపేట సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బేగంపేట శ్రీకట్టమైసమ్మ అమ్మ వారి ఆలయంలో మంగళవారం శ్రీదుర్గాదేవి అలంకారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మ వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ విఠలయ్య,ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.భక్తులకు తీర్ధ ప్రసాదాల పంపిణీ చేసారు.

## ఘనంగా దుర్గామాతకు పూజలు



**హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త:**
టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో దుర్గామాత పూజలు ఘనంగా నిర్వహించారు. టీజీఎస్పీడీసీఎల్ పి కృష్ణారెడ్డి(డైరెక్టర్ ఫైనాన్స్), కే సుధా మాధురి (ఫైనాన్స్) సిజిఎం కే శోభారాణి (రెవెన్యూ), జిఎం (ఫైనాన్స్) పి మంజుల, అకౌంట్ ఆఫీసర్ సంగం నాయకులు కర్ణాకర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్సు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... దుర్గమాత ఆశీస్సులతో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభ్యున్నతిలో ముందుకు సాగాలని కోరుకున్నారు.

## జిహెచ్ఎంసి కార్మికులకు చీరల పంపిణీ



జిహెచ్ఎంసీ కార్మికులకు చీరలను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేత రవీందర్‌యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పేద కార్మికులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్‌యాదవ్ చీరలను పంపిణీ చేశారు. జీహెచ్ఎంసీ కార్మికులకు చందానగర్‌లోని ఆయన కార్యాలయంలో బతుకమ్మ, దసరా పర్వదిన సందర్భంగా ప్రత్యేక కానుకగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ..ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మహిళలకు చీరలను పంపిణీ చేయటం జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు అందేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మహిళలను దగా చేసిందన్నారు. పేదలకు సేవచేసిన మనసున్న మహారాజు కేసీఆర్ మాత్రమేనని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేష్ నాయక్ సన్మానించిన వాకర్స్‌క్లబ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రతినిధులు



గ్రూప్ 1కు ఎంపికైన గిరిజన యువకుడు వడిత్య మహేష్ నాయక్‌ను సత్కరిస్తున్న వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.రత్నాకర్‌రెడ్డి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో బాగ్‌లింగంపల్లి లంబాడీ తండాకు చెందిన వడిత్య నీలా, పంత్య దంపతుల కుమారుడు వడిత్య మహేష్ నాయక్ ఎంపీడీఓ గా ఎన్నికైన సందర్భంగా వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పివి.రత్నాకర్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. పరీక్షల్లో ర్యాంక్ రావడానికి కారణమైన మహేష్‌నాయక్ తల్లిదండ్రులను కూడా అభినందించారు. రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ర్యాంక్ రావడానికి కృషి చేసిన తల్లిదండ్రుల కష్టాన్ని మరువకూడదని అలాగే సమజాసేవతో పాటు పదవి బాధ్యతల పట్ల ఎంతో ఓర్పుతో ఉండీ పేదవారికి సహాయం చెయ్యాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సేవాలాల్ సేన హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వడిత్య కళ్యాణ్ నాయక్, అయిలినేని కిషన్‌రావు, స్కైలాబ్‌బాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశొపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో తిరుమలగిరి మండలానికి చెందిన 9 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ బిక్షపతి, కాంగ్రెస్ నేతలు సంతోష్ యాదవ్, గౌతమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను దశల వారీగా అభివృద్ధి చేస్తున్నా

**-సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన**



**అత్తాపూర్ సెప్టెంబరు30,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ డివిజన్‌ను దశల వారీగా అభివృద్ధి చేస్తూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్‌లోని శివరాంపల్లి శ్యామలా నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానికులతో కలిసి కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకువెళ్లాన్నానని అభివృద్దే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఏనాడు లేని విధంగా నా హయాంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## పంప్‌హౌజ్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే



కంటోన్మెంట్ బాలంరాయి నూతన పంప్‌ల నిర్మాణం పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఏర్పాటు చేసిన పంప్‌హౌజ్ నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. మంగళవారం బాలంరాయి, బోయిన్‌పల్లిలో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మంచినీటి పంప్‌సంపుల నిర్మాణం పనులను బోర్డు వాటర్స్ వర్క్స్ సూపరిండెంట్ రాజ్‌కుమార్, ఏఈ శేషాంక్‌లతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలంరాయిలో 6 లక్షలు, బోయిన్‌పల్లిలో 2 లక్షల గ్యాలన్ల సామర్థ్యంతో రూ.5.20 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నామన్నారు.

## బిసి కార్మిక శాఖ అధ్యక్షుడుగా చెరుకు మణికంఠ



ఆర్.కృష్ణయ్య నుంచి బిసి కార్మిక శాఖ అధ్యక్షుడుగా నియామక పత్రం అందుకుంటున్న చెరుకు మణికంఠ చిత్రంలో గుజ్జ సత్యం తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

తెలంగాణ బీసీ అసోసియేషన్ రాష్ట్ర కార్మిక అధ్యక్షుడిగా చెరుకు మణికంఠ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ధృవీకరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్యను శాలువతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్న అనంతరం చెరుకు మణికంఠ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్మిక శాఖ అధ్యక్షుడు నియమించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర కార్మిక అధ్యక్షునిగా నియమించినందుకు కార్మికులందరికీ ఏ ఇబ్బంది వచ్చినా అన్ని రకాల ముందుండి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ జగన్నాథ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు



కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డిని సన్మానిస్తున్న టీమ్ జగన్నాథ సంస్థ నిర్వాహకులు

**హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

టీం జగన్మాత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్ నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా జరిగిన జాగరహన్ (భజన) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాగ్అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పద్మావెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు.

## వెంకటేశ్వరుడికి ముత్యాల పందిరి వాహన సేవ



ముత్యాల పందిరి సేవలో స్వామివారి పల్లకి మోస్తున్న భక్తులు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉన్న భ్రమరాంబిక దేవి మంగళవారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో దుర్గాదేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మరోవైపు ఆలయంలో కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి ముత్యాల పందిరి వాహన సేవను నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఏడుకొండల వాడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్‌తోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్



4వ వార్డు హరిజన బస్తీలో దేవీ శరన్నవ రాత్రివేడుకల్లో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత గజ్జెలనాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మధ తదితరులు



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి దుర్గమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న హన్మంత్‌రెడ్డి



శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మ వారు.



బజార్ ఘాట్ లోని సార్వజనిక శ్రద్దేయ దుర్గాపూజ బిఆర్ఎస్ నాంపల్లి నాయకుడు ఆనంద్ కుమార్ గౌడ్, రామిరెడ్డి, భూషణ్ రావు, భరద్వాజ్, రవీందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీ దుర్గాదేవిగా దివ్యదర్శనమిచ్చిన పార్వతీదేవి అమ్మవారు



ఆల్విన్ కాలనీలో స్థానిక బిజెపి నాయకులు శ్రీనాథ్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న డాక్టర్ కొరడాల నరేష్ దంపతులు



మూసాపేట్ యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ మండపం వద్ద పూజలు చేసిన చంద్రకాంత్...



చిక్కడపల్లిలో హనుమాన్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు

# నగరంలో ఘనంగా కొన్నసాగుతున్న దేవినవరాత్రి ఉత్సవాలు

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : ఎమ్మెల్యే తలసాని

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి సనత్ నగర్‌లోని 7 టెంపుల్ అవరణలో, బికెగూడలోని బతుకమమన చౌరస్తాలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు తలసాని ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ నేడు అఖంతరాలు దాటి విశ్వ వ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అట, పాటలతో 9 రోజుల పాటు మహిళలు ఎంతో గొప్పగా జరుపుకున పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసిఅర్ రాష్ట్ర పండుగగా నప్రకటించి అధికారికంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, సనత్ నగర్,



బికెగూడ బతుకమ్మ చౌరస్తాలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తలసాని తదితరులు

అమీర్‌పేట్ డివిజన్ల అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, హన్మంతరావ్, పుష్పలత, పద్మ, రుక్మిణి, సీనియర్ అశోక్ యాదవ్, నప్రవీణ్‌రెడ్డి, కొలను భూపాల్‌రెడ్డి, రాజేశ్ ముదిరాజ్, పీయూ ష గుప్త, సీనియర్ సిటిజన్ పార్థసారధి, గుడిగే శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, ఆకులరాజు, నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట విమానాశ్రయంలో ముగిసిన హిందీ పక్షోత్సవాలు

**బేగంపేట సెప్టెంబరు 30,ప్రభాతవార్త**

సెప్టెంబరు 14న రాజ్యాంగ పరిషత్ హిందీకి అధికార భాష హోదా కల్పించిందని, బేగంపేట విమానాశ్రయంలో ముగిసిన హిందీ పక్షోత్సవాలలోఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఇంచార్జి అచింత కుమార దత్ అన్నారు. బేగంపేట విమానాశ్రయంలో సెప్టెంబరు 14నుంచి 29వరకు హిందీ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మంగళవారం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఇంచార్జి అచింత కుమార్ దత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14వ తేదీని హిందీ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రతను చెక్కుచెదరకుండా ఉంచడంలో హిందీ కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమాని అతిధిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ భగవాన్



,హిందీ ముగింపు పక్షోత్సవాలలో పాల్గొన్న అచింత కుమార దత్ తదితరులు.

గవ్హాడే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో హిందీ ప్రభావం పెరుగుతుందని, నేడు ప్రపంచ దేశాలన్నీ భారత్ కు చేరవయ్యే పోటీలో ఉన్నాయని ,అలాంటి పరిస్థితుల్లో హిందీ బాటలు వేస్తుందని చెప్పారు. విమానాశ్రయంలో కొనసాగుతున్న అధికార భాషా పనులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అవార్డు విజేతలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రధానం చేసారు. కార్యక్రమంలో ఏటీసీ జనరల్ మేనేజర్ గోపకుమార్, ప్రస్సిల్లా ప్రియా, అపూర్వ జైన్, శుక్లా ఉపేంద్రకుమార్, నీతా సురేష్, పాల్గొన్నారు.

## జలమండలిలో ఐఎన్‌యుసి దసరా వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త**

కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా అని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి అన్నారు. దసరా, బతుకమ్మ వేడుకల సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జలమండలి వివిధ సెక్షన్లలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు మొగుళ్ళ రాజిరెడ్డి తోపాటు టిజెఈయు ప్రెసిడెంట్ సి.సతీష్ కుమార్ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని జలమండలి ఉద్యోగులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యున్నతి, ఆరోగ్యం, సంతోషకరమైన జీవనం కోసం అమ్మవారిని ప్రార్థించారు. జలమండలి ఉద్యోగులతో కలిసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందడం గర్వకారణం అని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐక్యతతో తమ సమస్యల పరిష్కారానికి ఆనందంగా ముందుకు సాగుదామని ఆకాంక్షించారు. కార్మికులు తమ ఆయుధాలు, పనిముట్లు ఆలయానికి తీసుకువెళ్లి పూజించడం




జలమండలి వివిధ సెక్షన్లలో దసరా వేడుకలు జరుపుకుంటున్న ఐన్‌టియుసి ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, చిత్రంలో సి.సతీష్‌కుమార్ తదితరులు

ద్వారా విఘ్నాలు, ప్రమాదాలు తొలగిపోయేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. అందుకే విజయదశమి రోజున అనేకమంది కార్మికులు ఆయుధాలను, పనిముట్లను పూజిస్తారని, కార్మికుల శక్తి ఆరాధనకు ప్రాధాన్యతను ఇచ్చే పండుగ దసరా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో జేఏసీ నేతలు ఆలీ, శ్రవణ్ కుమార్, ఎండీ జాంగిర్, రాఘవేంద్ర రాజ్, బి.దేవేందర్, ఈ.చంద్రశేఖర్, ఎం.రాజా, లక్ష్మణ్ యాదవ్, హాసిం, నరసింహారెడ్డి, బి.రాంచేందర్, గౌస్ పాషా, మొగులయ్య, అనిల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సాంస్కృతిక వారధిగా బతుకమ్మ

**-రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు**



బతుకమ్మ ఆట పాటలతో సందడి చేస్తున్న యువ మహిళామణులు, చిన్నారులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ప్రతీ సంవత్సరం మహిళలు ప్రకృతినే అమ్మవారిగా రంగురంగు పూలతో అందంగా అమర్చి ఆట పాటలతో సమూహంగా దేశవిదేశాల్లో జరుపుకునే బతుకమ్మ అంతర్జాతీయంగా సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ పర్యాటకశాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సహకారంతో ఇండియన్ అసోసియేషన్ విదేశాల్లోని బెర్న్, స్విడ్జర్లాండ్‌లో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమానికి అంతర్జాల వేదికగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేదికలో బెర్న్ నగరంతోపాటు జెనీవా, జూరిచ్, లౌసానే తదితర నగరాలు, జర్మనీలో నివసించే తెలుగు వారితోపాటు మిగతా భారతీయులు, ఆయా దేశాల యువతులు పెద్దసంఖ్యలో బతుకమ్మ సంబరాల్లో సంప్రదాయ ఆహార్యాలతో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలను మధురంగా ఆలపిస్తూ నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజ్‌సింగ్, కార్యదర్శి వేదాంతం కిరణ్, భావిగడ్డ బ్రహ్మానందరెడ్డిలు పర్యవేక్షించారు.

## సంస్కృతిని భావితరాలకు అందించాలి

**-ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని**



మహబూబ్ ఫంక్షన్ హాల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ సంప్రదాయాలను బావితరాలకు అందించే విధంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. యూసుఫ్‌గూడ మహ్మాద్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించగా మల్లు నందిని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలంతా బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో హోమం పూర్తి

**: ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి**



హోమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

విజయదశమి మహోత్సవంలో భాగంగా శ్రీ దుర్గా మాత దేవి అమ్మవారు అనుగ్రహంతో తొమ్మిదవ రోజు హోమం పూర్తి చేసుకోవడం జరిగింది. మంగళవారం శ్రీ దుర్గ మాత దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ పాదా నివారణ కలుగునని, అన్నింట విజయం లభించునని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు ప్రజలుకు సర్వశత్రు భయ నివారణ, దృష్టి దోష నివారణ, ప్రయోగ బాధా నివారణ కలగాలని, అన్నింట విజయం లభించాలని కోరుతూ నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ దుర్గామాత దేవి పాసుపతం హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. అమ్మవారి పూజా కార్యక్రమాలు ఎంతో నిష్టతో అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. అదేవిధంగా ఈరోజు భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, కడియాల ఇందిరా, బొర్రా అశోక్, బొర్రా చందు, కొలన్ మహిపాల్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, ఆదిరెడ్డి, రామానాయుడు, కృష్ణ, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## అక్రమ షెడ్లను, నిర్మాణాలను తొలగించాలి

**: సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**




మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్‌కి వినతిపత్రం అందజేస్తున్న పాలభిందెల శ్రీనివాస్

**నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ షెడ్లను తొలిగించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్‌కి మంగళవారం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు వేస్తున్నారని గుర్తు చేశారు. చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారుల నిరక్ష్యం వల్ల ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని అన్నారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలిగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి పాల్గొన్నారు.

## తెలంగాణ అస్థిత్వం బతుకమ్మ

**- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్**

**-పిజెఆర్ స్టేడియంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు**



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్, మహిళలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

తెలంగాణ ఆస్థిత్వానికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషదాయకమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని పీజేఆర్ స్టేడియంలో హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్, శ్రీకృష్ణయూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల నుంచిపెద్దసంఖ్యలో మహిళలు హాజరై బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. పూలను పూలతో పూజించే పర్వదినమే బతుకమ్మ వేడుకని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మవేడుకలను వాడవాడలా జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ వేడుకలను రాష్ట్ర పండుగగా అత్యంత ప్రతిష్టాత్మాకంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఛైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి, మెట్టు సాయికుమార్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేర్వేరు సంఘటనల్లో వాహన చోరులు అరెస్ట్

**ఫిల్మ్‌నగర్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు నిందితులతోపాటు వాహనాలను స్వాధీనం చేసుకున్న సంఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేటకు చెందిన గుగులోతు రవీందర్ తన ఇంటి ముందు నిలిపి ఉంచిన పల్సర్ వాహనం కనిపించకపోవడంతో ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేసిన డిఐ జె. వెంకట్ విచారణ చేపట్టి చంద్రాయణగుట్ట సమీపంలోని బండ్లగూడకు చెందిన ఆటో డ్రైవర్ అయిన మొహమ్మద్ నవాజ్ అలియాస్ నవాజ్ బాబా(29)ని నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో పలు దొంగతనాల కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు.

**మరో సంఘటనలో..**

ఆసిఫ్‌నగర్‌కు చెందిన దీపక్(28) డొమినస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా చేరాడు. ఒక ఆర్డర్‌ను ఇచ్చేందుకు ద్విచక్ర వాహనాన్ని ఇచ్చి పంపగా దీపక్ తిరిగి రాలేదు. దీంతో అనుమానించిన బాలనగర్ డొమినోస్ పిజ్జా మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన ఫిల్మ్‌నగర్ పోలీసులు దీపక్‌ను అరెస్ట్ చేసి బైకును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో మంగళహాట్‌లో మాదకద్రవ్యాల కేసులో శిక్షను అనుభవించి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## గుండె పోటుతో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

**చార్మినార్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ సిబిడిలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.అంజయ్య మృతి (50) పట్ల పలువురు విద్యుత్ ఉద్యోగులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాతబస్తీలో గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్న విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య గుండె పోటుతో శనివారం మృతి చెందారు. చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్‌తో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది అంజయ్య కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. అంజయ్యకు భార్య, ఇద్దరు కొడుకులు కలరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS ARBITRATOR, RED HILLS, AT: HYDERABAD.
ARB/CF.NO. 584 OF 2024.

Between:-
M/s. Shriramchandra Chits Pvt. Ltd., ...Disputant.
And
Sri. Shaik Noor Mohammed Pasha & Others ...Opponents

1. Sri.Shaik Noor Mohammed Pasha, S/o.Shaik Naib Rasool, Aged about 46 Years... R/o.H.No. 13-01-94/6, Avanthinagar Thota, Near Vijetha School, Mothinagar, Borabanda, Hyderabad
2. Sri Kudulla Vishnuvardhan, S/o. K.Chandra Shekar, Aged about 44 Years., Occ: Lineman, R/o. H.No.30-104, Nanda Nagar, Quthubullapur, Hyderabad-55.
3. Sri. Mohammed Khaja Pasha, S/o. Mohammed Babu Miya, Aged about 45 Years., R/o. H.No.8-3-228/678/828, Karmikanagar, Yousufguda, Hyderabad.

...OPPONENTS

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of Rs.1,88,088/-. The above claim petition is posted to dated 15-10-2025 for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 12.00 A.M. to 2.00 P.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
Smt.P.S.N Padma, Advocate
#9-1-164/S-9, II Floor, Amsri Plaza, S.D.Road, Secunderabad-500003.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### : ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, చిత్రంలో డాక్టర్ చేతన్ మహాజన్, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని యాకత్ పూర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పేర్కొన్నారు. యాకత్పురాలని ఎంఎస్ హెల్త్ హబ్ ఆధ్వర్యంలో దిల్సుఖ్నగర్ పల్స్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ మహమ్మద్ వాసేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చేతన్ మహాజన్ ,పల్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్ లు మాట్లాడుతూ క్యాన్సర్, ఆర్థోపెడిక్ , గ్యాస్ట్రో ఎంట్రాలజీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వైద్య శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలుఊ నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ ఇంచార్జ్ మొయిద్ సమీర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి ,చిత్రంలో చౌకి రవికుమార్, తులసి సురేష్ కుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని చాదర్ ఘాట్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్,ఆలయ ప్రతినిధి తులసి సురేష్ కుమార్, దుర్గామాత ఉత్సవాల అధ్యక్షుడు టి. శ్రీధర్ ముదిరాజ్, గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్, కే. శివరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### దుర్గా దేవి నమస్తుతే : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా దేవి నవరాత్రులను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కొలువుదీరిన అమ్మవారిని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరామ్ యాదవ్, ప్రముఖ సంఘ సేవకులు మండలి రాధాకృష్ణ యాదవ్ ,భైరు అనిల్, నర్సింగ్ రావు,లక్ష్మణ్ యాదవ్,మండలి చిన్న యాదవ్ ,రెబ్బ వాసు,హేమంత్,మారెడ్డి రాజశేఖర్ ,రాధిక, రజని ,పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు ,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కెటిఆర్‌కి దసరా శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్ గౌడ్



**కుషాయిగూడ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం. మంగళవారం జూబ్లీ హిల్స్‌లో మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ని మరియు అతని సతీమణి శైలిమని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు చర్లపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలిపారు. ఉద్యమకారుడు పాండల శివకుమార్ గౌడ్ . తదనంతరం కేటీఆర్ తో కలిసి జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లి దర్శనం చేసుకొని రాబోయే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని కోరుకున్నారు.

## పండుగలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయి
### : సౌత్ జోన్ ఎస్ఇ శ్రీనివాస్



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సౌత్ జోన్ విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస్, ఆస్మాన్ ఘడ్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి, ఏడిఇ వినోద్ రెడ్డి, ఎఇ సత్యనారాయణ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** పండుగలు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని విద్యుత్ శాఖ సౌత్ జోన్ ఎస్ఇ శ్రీనివాస్, ఆస్మాన్ ఘడ్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆస్మాన్ ఘడ్ విద్యుత్ శాఖ పరిధిలోని విద్యుత్ కార్యాలయలలో వారు ముఖ్యఅతిథిగా హాజరై దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ లు వినోద్ రెడ్డి, శోభన్ బాబు, ఏఇలు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ బాబు, ప్రసాద్, నరేందర్, సిబ్బంది సత్య లింగం, చారి, శ్రీనివాస్, రాజేష్, ప్రకాష్, ఈగ శ్రీనివాస్, పి. శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, శ్రవణ్, కాసుల శివ,రాజ్ కుమార్, మొహినుద్దీన్, జహంగీర్, అబ్బాస్, అంజనప్ప, రాజేందర్, లక్ష్మీనారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.



బట్టు దాస్ రావు ఆధ్వర్యంలో ముసారంబాగ్ వెస్ట్ ప్రశాంత్ నగర్ లో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న మహిళలు



కాప్రా సర్కిల్ పరిధిలోని కమలానగర్‌లో స్వయంగా బతుకమ్మను తయారు చేస్తున్న మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి బృందం



ఫిర్జాదిగూడ కార్పొరేషన్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి , మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి , క్రాంతి కాలనీ మహిళలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి ,చిన్నారులు,కాలనీ మహిళలు



బోడుప్పల్ ఇంద్రనగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మాజీ డ్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ జక్క పద్మ రాములు ,కాలనీవాసులు



నాగోల్ కోఆపరేటివ్ బ్యాంకు కాలనీ, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బండ్లగూడ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన వేడుకల్లో బతుకమ్మ ఆడుతున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



ఆర్కేపురం డివిజన్ అల్కాపురికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బతుకమ్మ ఆడుతున్న సురేఖభాస్కర్‌రెడ్డి



రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గ నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఏ.పి.ఆర్.క్రిస్టల్ విల్లాస్ లో సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలు.



చిలుకానగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఫెడరేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి :చిత్రంలో వంటేరు నర్సింహారెడ్డి తదితరులు

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## అసంపూర్తి డ్రైనేజీ పనులు...ప్రజలకు అవస్థలు

-సర్వీస్ రోడ్డుపై పారుతున్న మురుగు
-పట్టించుకోని అధికారులు




గుంతలకు అడ్డుగా పెట్టిన బోర్డు



మ్యాన్ హోల్ నుండి పొంగుతున్న మురుగు నీరు.

**హయత్ నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కోట్ల రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన అభివృద్ధి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాకపోగా వారు ఇబ్బందుల పాలవడం అధికారుల అనాలోచిత నిర్ణయాలకు ఉదాహరణగా చెప్పవచ్చు. విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు లక్ష్మారెడ్డి పాలెంలో విజయ ఆసుపత్రి సమీపంలో పొంగి పోర్లుతున్న మురుగు నీరు దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని పలు కాలనీలకు మురుగు నీటిని మూసీ వరకు తరలించడంలో భాగంగా డ్రైనేజీ పైప్ లైన్ పనులు చేపట్టారు. సర్వీస్ రోడ్డులో విజయ ఆసుపత్రి వరకు పనులు చేపట్టి అండర్ పాస్ వద్ద మురుగునీటిని దాటించే పనులను చేపట్టలేదు. కాగా... పలు కాలానీల ప్రజలు తమ ప్రాంతంలో మురుగును పైప్ లైన్లోకి మళ్లించారు. ఔట్ లెట్ పూర్తి కాకపోవడంతో మురుగు అంతా సర్వీస్ రోడ్డులో పొంగి పొర్లుతోంది. ఇటీవలి వర్షాలకు వరద నీరు కూడా చేరడంతో సర్వీస్ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడి ప్రమాద కారంగా మారాయి. స్థానికంగా ఉన్న ఆసుపత్రి వర్గాలు నెమ్మదిగా వెళ్ళండి అంటూ వాహనదారులకు సూచిస్తూ గుంతల ముందు బోర్డును ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురుగు సమస్యను పరిష్కరించడంతో పాటు గుంతలమయమయిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

### చంపాపేటలో అమ్మవారికి నాయకుల పూజలు



పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు, దయానంద్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** నవ జీవన జ్యోతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు దయానంద్‌రెడ్డిలు సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటేష్, పాశం శ్రీశైలం, గిరి, యాదయ్య, రజనీకాంత్, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నవదుర్గ మండపం వద్ద రాజిరెడ్డి దంపతుల పూజలు



దుర్గమాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న సల్ల రాజిరెడ్డి దంపతులు

**ఉప్పల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్ గాంధీ బొమ్మ ఉన్న దుర్గ మాత మండపం వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సల్ల రాజిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద దుర్గా హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సల్ల రాజిరెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలు ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. అమ్మవారి మండపం వద్ద ఆనందోత్సవాలతో వేడుకలు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా సల్ల రాజిరెడ్డి దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండప కమిటి సభ్యులు రుద్రగోని రాజుగౌడ్, సోమసాని ప్రవీణ్ పాల్గొన్నారు.

### శ్రీ మహంకాళి ఆలయంలో శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు



**ఉప్పల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శ్రీ మహంకాళి దేవాలయంలో మంగళవారం అమ్మ వారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గంట్లబొట్ల వెంకటరమణ శర్మ (కన్నయ్య పంతులు) ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్‌రెడ్డి, నాగుల ప్రభాకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ సి. రఘుపతిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు అలుగుల అనిల్, రాఘవేంద్ర, గుమిడెల్లి కృష్ణ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల ప్రభాకర్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు బిక్కుమల్ల అంజయ్యగుప్త, భాస్కర్, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, నరేష్, శాగ శేఖర్ పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్‌లో దుర్గామాతలకు మాజీ మేయర్ పూజలు



దుర్గామాతకు పూజలు చేసిన పారిజాత

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌లో జరుగుతున్న శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గామాతలకు మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల వారి ఆహ్వానం మేరకు మండపాలను సందర్శించి పూజలు చేసిన ఆమెను నిర్మాహకులు సన్మానించారు. అనంతరం మాజీ మేయర్ సాయినగర్, అన్నపూర్ణనగర్ కాలనీల్లో జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, సిరిగని సాయి, నయనాచారి, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రిని కలిసిన శంకర్‌రెడ్డి



బండి సంజయ్‌ను సన్మానించిన శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కరీంనగర్‌కు తరలివెళ్ళిన శంకర్‌రెడ్డి అక్కడ బండి సంజయ్‌ను కలిసి శాలువాతో సన్మానించి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నానయకులు కొండ్రు గౌరీ శంకర్, జోరల ప్రభాకర్, బి.రాజిరెడ్డి, కాశెట్టి కుమార్, రవికుమార్, రాజేందర్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,నాయకులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బిఆర్ అంబేద్కర్ భవన్ మొదటి అస్తు నిర్మాణం పనులను మంగళవారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన ఎస్‌డిఎఫ్ ద్వార సీడీఎఫ్ నిధులతో సుమారు రూ. 40లక్షల వ్యయంతో జరుగుతున్న పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచింరు. ఈ కార్యక్రమంలో హెచ్‌బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షు లు కర్రె శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం.రఘువరణ్, పర్ణటి సురేందర్, హనుమండ్ల విజయ్, జితెందర్, బాలచందర్, సందీప్, సాయి,శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### వినాయక్‌నగర్ అభివృద్ధి పట్ల అంకితభావం చూపుతున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :** డివిజన్ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతర ప్రయత్నాలు చేస్తున్న ట్లు వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.ఆమె జి హెచ్ఎమ్ సి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వినాయక్ నగర్‌లో పలు ప్రాంతాలు ఇంకా ప్రాథమిక వసతులు కల్పించా ల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుతో పాటు బండ చెరువు శుభ్రతకు చర్యలు తీసు కోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అలాగే వర్షాకాలంలో ముంపు సమస్యలు తీవ్రమవుతున్నందున ఎస్ ఎన్ డి పి పరిధిలో నాళాల విస్తరణను తక్షణమే చేపట్టాలి" అని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కర్ణన్ సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా రాజ్యలక్ష్మి ఎస్ ఎన్ డి పి(స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్) చీఫ్ ఇంజనీర్‌ను కూడా ప్రత్యేకంగా కలిసి,వర్షాల సమయంలో వినాయక్ నగర్‌లో అనేక కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. దీనిపై తక్షణమే సర్వే చేసి, అవసరమైన నాలా పనులు ప్రారంభించాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయిసురేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

**హుడా కాంప్లెక్స్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లోని శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వర దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గా దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్నామని, నవరాత్రుల సందర్భంలో ప్రతిరోజు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కోరుపోలు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి ప్రసాద్, కోశాధికారి మురళీ కౌండిన్య, సభ్యులు సుబ్బారావు, భోగేశ్వర్ రావు, ఏం.ఎన్.రావు, యాదగిరి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటరావు, శ్రీనివాస్ రావు, సత్యనారాయణ మూర్తి, ఆకుల ఉదయ్, విజయ్ కుమార్, నరేష్, సుధాకర్ చారి, కృష్ణ మూర్తి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### త్రిశక్తీ ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు




**వనస్థలిపురం. సెప్టెంబర్ .30.ప్రభాతవార్త** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహారపురం కాలనీలో గల శ్రీ త్రిశక్తి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం శ్రీ మహాదుర్గాదేవి ని శ్రీ విజయ దుర్గాదేవి గా,శ్రీ మహా సరస్వతీ దేవిని శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి గా,శ్రీ మహాలక్ష్మి దేవిని శ్రీ సంతానలక్ష్మిదేవి గా పురోహితులు సుధాకర శర్మ,వారి సహా యకులు శివకుమార్, సాయిలతో కలిసి అలంకరించారు.స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దంపతులు, బి.ఆర్.ఎస్. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి దంపతులు అమ్మవార్లను దర్శిం చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సంకల్ప కర్త ,చైర్మన్ డి.విజ యభాస్కర్,మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. నారాయణరెడ్డి, కె.రవీంద్ర కుమార్,గోవింద్ నాయక్,ప్రవీణ్ రాయుడు, ఈశ్వర రావు రాయుడు,స్వతంత్ర రెడ్డి,రవీంద్రా రెడ్డి, డాక్టర్ భగవాన్ రెడ్డి,ఆలయ మహిళా ధర్మకర్తలు పాల్గొన్నారు.

### జనప్రియ హోమ్స్‌లో ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం



**వనస్థలిపురం సెప్టెంబర్30, ప్రభాతవార్త** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట, జనప్రియహోమ్స్ కాలనీలో గల శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 25 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా స్వామివారి తిరు కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు శ్రీవారి కల్యాణంలో పాల్గొను తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పి. వి.నరసింహారావు,సాంబశివ రావు, దుర్గాప్రసాద్, పవన్ కుమార్ గుప్తా,శ్రీనివాస రాజు,శాంత శ్రీ, విజయ లక్ష్మి,సత్యవతి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు. పరవస్తు రంగాచార్యులు స్వామి ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణం జరిగింది.

### రైతు సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం



**తుర్కయంజాల్ సెప్టెంబర్ 30( ప్రభాతవార్త)** రైతుల సంక్షేమానికి రైతు సేవా సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని టీ జీ క్యాబ్ వైస్ చైర్మన్, డీ సీ సీ బీ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య అన్నారు. ది తుర్కయంజల్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ 53 వ సర్వసభ్య సమావేశం టీ జీ క్యాబ్ వైస్ చైర్మన్, డీ సీ సీ బీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య అధ్యక్షతన మన్నెగూడ జే ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త కుర్మా సత్తయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవా సహకార సంఘాలు ఎంత గానో కృషి చేస్తున్నాయని అన్నారు. ది తుర్కయంజల్ రైతు సేవా సహకార సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకొని 51 సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. సంఘంలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, పాలక వర్గ సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవ రెడ్డి, కుతాడి నర్సింగ్ రావు, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్కా కృష్ణా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జక్క రాంరెడ్డి, భార్గవి, సంఘం సెక్రటరీ వై. రామ్ దాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పండుగలు సోదరా భావాన్ని పెంపొందిస్తాయి : చిలుక



చీరలు పంపిణీ చేస్తున్న మధుర ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** పండుగలు సోదర భావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని చిలుక నివాసం వద్ద మంగళవారం పారిశుద్ధ, దేవాలయాల్లో పనిచేసే కార్మికులకు విజయదశమి సందర్భంగా చిలుక మధురఉపేందర్‌రెడ్డి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం సమాజ సేవలో నిమగ్నమయ్యే మహిళా కార్మికులకు దసరా కానుకగా ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా చీరలు పంపిణీచేస్తున్నామన్నారు. దీనిని ఒక బాధ్యతగా తీసుకొని రాబోయే రోజులలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు.

### ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న సామ స్వప్న సుందర్‌రెడ్డి దంపతులు

**సైదాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కృష్ణానగర్ కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి సామ స్వప్న దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.